# ఆర్ఐ జయకృష్ణ కు ఉత్తమ ఉద్యోగి అవార్డు




**రేణిగుంట జనవరి 26**రేణిగుంట మండలం చెందిన ఆర్ఐ జయ కృష్ణ విధి నిర్వహణలో ఉత్తమ సేవ ప్రతిభ కనబరిచినందుకు గ్రామ ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతిలోని పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా ఆయన గౌరవాన్ని స్వీకరించాడు ప్రజాసేవలో అంకితభావం బాధ్యతాయుతమైన విధులు నిర్వహణకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది

# మందకృష్ణ మాదిగ అన్నగారి సైనికులు తయారు చేయడమే మా లక్ష్యం



**తాడపత్రి జనవరి 26** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న గారి ఆదేశాల మేరకు అనంతపురం టౌన్ రాణి నగర్ ఎంఆర్పీఎస్ నూతన నిర్మాణ కమిటీ అనంతపురం టౌన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా సాకే నాగార్జున మాదిగ ( డిగ్రీ స్టూడెంట్స్ )ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది బాణాసి శీను మాదిగ యువసేన అనంతపురం జిల్లా అధ్యక్షులు బండారు చంద్ర మాదిగ అనంతపురం జిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వారి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా పెద్దిరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నాగభూషణ్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి అనంతపురం టౌన్ రాణి నగర్ లో ఎం ఎస్ పి యువ నాయకులు చదువుకున్న స్టూడెంట్స్ లు పెద్ద ఎత్తున పాల్గొని మందకృష్ణ మాదిగ అన్నగారి ఆధ్వర్యంలో అనంతపురం టౌన్ ప్రతి కాలనీలో తిరుగుతూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి బలపేతం చేస్తూ చదువుకున్న నూతన యువ నాయకుడు ప్రోత్సహిస్తూ ఈరోజు రాణి నగర్ అనంతపురం టౌన్ ఎంఆర్పీఎస్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది సాకే నాగార్జున మాదిగ అనంతపురం టౌన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు (డిగ్రీ స్టూడెంట్స్) ఓం ప్రకాష్ మాదిగ డిగ్రీ స్టూడెంట్స్ గణేష్ మాదిగ డిగ్రీ స్టూడెంట్స్ విష్ణు మాదిగ డిగ్రీ స్టూడెంట్స్ ఆది మాదిగ ఇంటర్ స్టూడెంట్స్ రఘు మాదిగ ఇంటర్ స్టూడెంట్స్ ఎంఆర్పీఎస్ యువ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది

# చిల్ల కొండయ్య పల్లిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

### పిల్లలతో కలిసి జెండా ఆవిష్కరించిన సాకే కుళ్లాయప్ప





**అనంతపురం :** ఉమ్మడి అనంతపురం జిల్లా తాడిమర్రి మండలం చిల్ల కొండాయపల్లి గ్రామం ఎస్సీ కాలనీలోని ఆర్డిటి స్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ జన సంఘం ఆంధ్ర--కర్ణాటక వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే కుళ్లాయప్ప విద్యార్థులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి ఫ్లాగ్ హోస్టింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశం ఇప్పటికే 77 గణతంత్ర దినోత్సవాలను జరుపుకుంటున్నప్పటికీ రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం వల్లే ఈరోజు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు చదువు, ఉద్యోగాలు, హక్కులు, గౌరవం పొందగలుగుతున్నాయని తెలిపారు. గణతంత్ర దినోత్సవం అనేది కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు తమ జీవితంలో అమలు చేసే రోజుగా మారాలని ఆయన సూచించారు. పిల్లలు రాజ్యాంగాన్ని తెలుసుకుని చదువుతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు

# కేవీఎస్ స్పోర్ట్స్ పార్క్‌లో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

### -- మహాత్మునికి నివాళులు అర్పించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి





**తిరుపతి,** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని కేవీఎస్ స్పోర్ట్స్ పార్క్‌లో 77వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. గ్రామ పంచాయతీ సర్పంచ్ బి.సుబ్బరామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఆ వేడుకలకు తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి హాజరయ్యారు. జాతిపతి మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించిన తరువాత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అక్కడకు చేరుకున్న వేద పాఠశాల పిల్లలతో పాటు క్రీడా మైదానంలోని క్రీడాకారులు, వాకర్స్‌కు స్వీట్లు పంపిణీ చేశారు. అతిపెద్ద జాతీయ జెండాకు వందనం సమర్పించి స్వాతంత్ర్యోద్యమంలో అశువులు బాసిన మహాత్ముల పోరాటాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వేద పాఠశాల గురువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లింగపాలెం మండలం పుప్పాల వారి గూడెం గ్రామాన





**తిరుపతి,** పుప్పల వారి గూడెం గ్రామానికి చెందిన వెంకన్న బాబు తల్లి గారైన ఓబిళ్ళలనే ని. సీతామహాలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు చింతలపూడి శాసనసభ్యులుసొంగా రోషన్ కుమార్ కోటమి నాయకులు సీతామహాలక్ష్మికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో నాయకులు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేసిన పులివర్తి సుధా రెడ్డి.....

### పులివర్తి సుధా రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఓబులుశెట్టివారి పల్లి గ్రామస్తులు,మహిళలు....

**చంద్రగిరి,జనవరి26** జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఓబులుశెట్టివారి పల్లి గ్రామంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి,టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి చేతుల మీదుగా 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేశారు.గ్రామస్తులు,మహిళలు,విద్యార్థిని,విద్యార్థులు,ఉపాధ్యాయులు కలిసి పులివర్తి సుధా రెడ్డికి ఘన స్వాగతం పలికారు.జాతిపిత మహాత్మాగాంధి,జవహర్‌లాల్ నెహ్రూ మరియు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం జాతీయ గీతాలాపన చేసి గౌరవ వందనం సమర్పించారు.పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. టీడీపీ మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులకు విచ్చేసిన అధికారులకు,సిబ్బందికి 77వ గణతంత్ర దినోత్సవ శు





భాకాంక్షలు తెలియజేశారు.త్రివర్ణ పతాకంలోని ముఖ్యాంశాలను విద్యార్థిని,విద్యార్థులకు తెలియపరి చాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పై ఉన్నదని పేర్కొన్నారు .విద్యార్థిని,విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని,పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని చెప్పారు.ఆట,పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనం తరం విద్యార్థులకు,విచ్చేసిన వారికి మిఠాయిలు పంచిపెట్టారు. పాకాల పోలీస్ స్టేషన్ లో సి.ఐ సుదర్శన్ ప్రసాద్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకావిష్కరణ చేశారు.పాకాల ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపీడీఓ వాసుదేవరావు జాతీయ పతాకావిష్కరణ చేశారు.అలాగే తాసిల్దార్ కార్యాలయంలో సంతోష్ సాయి,సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ రహంతుల్లా త్రివర్ణ పథకా విష్కరణ చేసారు.పాకాల మండలంలో ఉన్న సచివాలయాలలో,పంచాయతీ కార్యాలయాలలో,అన్ని ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాల్లో,అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,ప్రాథమిక పాఠశాలలో,వివిధ చర్చలలో,ముస్లిం దర్గా మైదానాల వద్ద త్రివర్ణ ప్రతాకావిష్కరణ చేసారు.

# చెర్లోపల్లిలో అంగరంగ వైభవంగా శ్రీ కట్ట మారమ్మ విగ్రహ ప్రతిష్ట

### -ఎల్లమ్మ రాజు కట్టపై కొలువుదీరిన తల్లి.. భక్తిశ్రద్ధలతో వేడుకలు
### -మొక్కులు చెల్లించిన భక్తులు: గ్రామంలో పండుగ వాతావరణం
### -శాంతి సౌభాగ్యాల కోసం గ్రామ దేవతల ఆరాధన: వేమన యోజన సంఘం

**చిట్వేలి, జనవరి 26:** మండలంలోని చెర్లోపల్లి గ్రామ పరిధిలో గల ఎల్లమ్మ రాజు కట్టపై వెలిసిన శ్రీ కట్ట మారమ్మ తల్లివిగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. వేమన యోజన సంఘం, ధర్మ నిధి ట్రస్ట్ ప్రతినిధుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

-శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ట:



ఈ విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఉదయం నుంచే వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, గణపతి హోమం, జలాధివాసం వంటి సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మారమ్మ తల్లి విగ్రహాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్టించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.

-భక్తుల కోలాహలం – నైవేద్యాల సమర్పణ:

విగ్రహ ప్రతిష్ట పూర్తయిన తర్వాత భక్తులు అమ్మవారికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు కోడిపుంజులను సమర్పించడంతో పాటు, మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగుపాలు వండి, నైవేద్యాలను నివేదించారు. ప్రసాద వితరణలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

-ఐక్యతకు ప్రతీక:ఈ సందర్భంగా వేమన యోజన సంఘం మరియు ధర్మ నిధి ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ.. గ్రామ దేవతల ఆరాధన ద్వారా గ్రామంలో శాంతి, సౌభాగ్యం మరియు ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేసిన గ్రామ పెద్దలను,యువకులను వారు అభినందించారు. మంగళవాయిద్యాలు, భక్తి సంకీర్తనల నడుమ ఈ వేడుక ముగిసింది.

# చిట్వేలులో తీరని విషాదం: గుంజినేరులో మునిగి ఇద్దరు మృతి

### -బాలుడిని కాపాడబోయి మరొకరు మృత్యువాత.. పుట్టెంటుకుల వేడుకలో మిగిలిన శోకం
### -తిరుపతికి చెందిన షేక్ ఆసీస్, షేక్ నూరుల్లా జలసమాధి
### -దర్గాలో వేడుక ముగించుకుని వెళ్తుండగా కాటేసిన కాలం

**చిట్వేలు, జనవరి 26:** పుట్టెంటుకుల వేడుకల కోసం వచ్చి, సంతోషంగా తిరిగి వెళ్లాల్సిన ఆ కుటుంబంలో గుంజినేరు పెను విషాదాన్ని నింపింది. చిట్వేలు పట్టణంలోని నయారా పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న గుంజినేరు ప్రవాహంలో మునిగి ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. -

దర్గాలో వేడుక – నదిలో ప్రమాదం:

తిరుపతి నెహ్రూ నగర్?కు చెందిన షేక్ ఆఫ్రిద్ (30) తన కుమార్తె పుట్టెంటుకుల మొక్కు తీర్చుకోవడానికి గత శుక్రవారం తన బంధువులతో కలిసి చిట్వేలు దర్గాకు వచ్చారు. ఆదివారం వేడుకలు ముగించుకుని సోమవారం తిరిగి వెళ్లాల్సి ఉండగా, సాయంత్రం 4 గంటల సమయంలో కుటుంబంలోని 9 మంది సభ్యులు స్నానాల కోసం గుంజినేరు వద్దకు వెళ్లారు.

-ప్రాణాలు తీసిన సాహసం:

నదిలో దిగిన వారిలో షేక్ ఆసీస్ (14) అనే బాలుడు నీటి ఉధృతికి ప్రవాహంలో కొట్టుకుపోతుండగా, అతడిని కాపాడేందుకు షేక్ నూరుల్లా తెగించి నీటిలోకి దిగారు. దురదృష్టవశాత్తు నూరుల్లాకు ఈత రాకపోవడంతో, ఇరువురు నీటిలో మునిగి ఊపిరాడక ప్రాణాలు విడిచారు.

-కన్నీరుమున్నీరవుతున్న బంధువులు:

కళ్లముందే ఇద్దరు వ్యక్తులు నీటిలో మునిగిపోవడంతో మిగిలిన



బంధువుల రోదనలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికితీశారు. వేడుకల కోసం వచ్చి శవాలై తిరిగి వెళ్తుండటంతో తిరుపతిలోని వారి నివాస ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రామసముద్రం మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రామసముద్రం, జనవరి 26** రామసముద్రం మండలంలో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారుల,ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జాతీయ గీతాలాపన ఆలపించి, జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజని, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా మనమంతా ప్రాథమిక హక్కులు, విధులను, చట్టాలను గౌరవించి దేశ అభివృద్ధికి పాటుపడాలని, అలాగే




రాజ్యాంగాన్ని రక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ,రెవెన్యూ సిబ్బంది, ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, డిప్యూటీ ఎంపీడీవో గఫూర్,ఎంపిపి రమణారెడ్డి, జడ్పీటీసీ రామ చంద్రారెడ్డి, ఎంఈఓ హేమలత,డాక్టర్ ప్రత్యూష,ఎస్సై ఉమా మహేశ్వర్ రెడ్డి, ఏఎస్సై హిమాచలపతి, పోలీస్ సిబ్బంది ,ఏపీమోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్,ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ చిట్టి బాబు,హెచ్ ఎం లు చిట్టి బాబు,తూర్పుపాఠశాల హేమలత, వెంకటా చలపతిరాజు వెంకటరమణ నాయుడు,నాగరాజు మస్తాన్ బీ,రెవిన్యూ ,సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు సిఆర్పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాడిపత్రి పట్టణంలోని అంబేద్కర్ నగర్లో 208 బూత్ లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు మరియు బూత్

**తాడపత్రి జనవరి 26**అధ్యక్షులు మీసాల రామ్ నాథలి గారి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా బౌద్దిక్ ప్రముఖ్ నరేష్ కుమార్ రెడ్డి గారు హాజరై జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగినది..అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశం పట్ల బాధ్యత కలిగి ఉండి తమవంతుగా దేశ సేవ చేయాలని పిలుపునివ్వడం జరిగింది..ముఖ్యంగా ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు తమ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటాలని అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంతవరకు తగ్గించాలని సూచించడం జరిగినది.. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మాజీ కన్వీనర్ రంగనాథరెడ్డి, రజక కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ వై రామాంజనేయులు,యువమోర్చా మాజీ రాష్ట్ర నాయకులు పృథ్వీనాథరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు జూటూరు ఓబిరెడ్డి,



వెంకట సుబ్బయ్య,కృష్ణ మోహన్, అట్లా రాజశేఖర్ రెడ్డి,అమరవాణి, భాను, జమాల్,వంశీ,జిలాని,ఈశ్వరయ్య, బ్రహ్మయ్య, ఆనంద్ రెడ్డి,అంజి,భాష, ఆవులసురేష్,రంగా, సంజీవ రెడ్డి,అమరావతి, విజయలక్ష్మి,ఆనంద్ రావు,చిప్పల లక్ష్మి,వరలక్ష్మి, మందాల శివ, జింకా మహేష్,బాలరశీగడు,



ఈశ్వరరాజు,భాస్కర్, దేవర రాము,బాలు,పవన్,మారుతీ, చరణ్ తేజ, లక్ష్మీనారాయణ శ్రీరంగయ్య, నాగరాజు, సుబ్బారాయుడు, మధు, నాగన్న, చిన్న పెద్దన్న, వెంకటేష్,సంజీవ,రంగనాథ్, గంగరాజు,కంభగిరి,దగ్గురాజ,కుర్మయ్య, చిన్న బొజ్జన్న, పెద్ద పెద్దన్న,అరుణ్ కుమార్, అశోక్,భవన నిర్మాణ కార్మికులు మరియు పెద్ద ఎత్తున వార్డ్ ప్రజలు పాల్గొన్నారు..

